మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

తూకం పక్కాగా వేయాలి

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి

దేవరకద్ర,నవంబరు 05 ప్రభాతవార్త : వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కాగా వేయాలని, ధాన్యంలో చెత్త లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. మంగళవారం దేవరకద్ర మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులతో వరి ధాన్యాన్ని ఎండబెట్టి, తూర్పు పట్టి, మ్యాచర్ (తేమ) 17% కొనుగోలుకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాల వలన ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ కృష్ణయ్య, అగ్రికల్చర్ ఏఓ రాజేందర్ అగర్వాల్, రైతులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు, అగ్రికల్చర్ ఏఈఓ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ఎన్యుమరేటర్ బ్లాక్ వారిగా కుటుంబాల

జాబితా రూపొందించాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, నవంబరు 05 ప్రభాతవార్త : నేటి నుండి ఎన్యుమరెటర్ బ్లాక్ వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాయంత్రం వరకు ప్రతి ఎన్యుమరెటర్‌కు ఉత్తర్వు కాపీ అందాలని, ఇంకా ఎవరైనా శిక్షణ పొందని ఎన్యుమరెటర్లు ఉంటే తక్షణమే శిక్షణ ఇవ్వాలని జిల్లా ప్రణాళిక అధికారిని ఆదేశించారు. నవంబర్ 9నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్నందున నేటి నుండి 8 వ తేదీ లోపు బ్లాక్ లలో కుటుంబాల జాబితా సిద్ధం చేసి ప్రతి ఇంటిపై సమాచార స్టిక్కర్ ను అతికించాలని సూచించారు. ప్రతి ఎన్యుమరెటర్ కు వారు సర్వే చేయాల్సిన ఎన్యుమరెటర్ బ్లాక్ పరిధిని చూపించాల్సిన బాధ్యత గ్రామీణ ప్రాంతంలో అయితే పంచాయతీ సెక్రటరీ, మున్సిపాలిటీలలో అయితే వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు,జవాన్ లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన మెటిరీయర్ వెంటనే అందరు ఎన్యుమరెటర్లకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సిపిఓ భూపాల్ రెడ్డి, ఏఓ కలెక్టరేట్ భాను ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, తహశీల్దార్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

కొనుగోలు కేంద్రాలను

పరిశీలించిన జిల్లా కలెక్టర్

మాగనూరు,నవంబరు 05 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అయితే వరిధాన్యం తేమ శాతాన్ని తమ పొలాల వద్ద చూసే విధంగా అధికారులకు సూచనలు చేయాని కొందరు రైతులు కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఏమి చేయలేమని రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి తేమశాతం యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్నీ బస్తాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు అన్ని వసతి, సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. కర్ణాటక ధాన్యం మన రాష్ట్రంలోకి రాకుండా చూడాలని ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి ఇస్తున్న రూ. 500బోనస్ మన రైతులకే లబ్ది చేకూరాలని, ఇతర రాష్ట్రాల రైతులకు వెళ్లకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, తహసిల్దార్ కృష్ణ, దయాకర్‌రెడ్డి, మార్కెట్, కార్యదర్శి భారతి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

వరి ధాన్యం కొనుగోలులో

పొరపాట్లు జరగవద్దు

గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబరు 5 ప్రభాతవార్త: ఖరీఫ్ 2024-25 వానాకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లాకలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ధాన్యం సేకరణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా జరిగే విధంగా చేపట్టాలన్నారు. ఈసారి ఇంతకుముందు లేని విధంగా సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటిం చినందున, దొడ్డురకం, ధాన్యం కలవకుండా వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సన్నరకం ధాన్యాన్ని గుర్తించే విధంగా యంత్రంపై అవగాహన కల్పించారు. పొట్టుతీసిన తర్వాత గింజ పొడవు 6మి.మీ కంటే తక్కువ గాను, వెడల్పు 2 మిల్లి మీటర్ల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా టిపిటి ద్వారా సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. సన్నరకం దానం గుర్తించే -మిగతా4లో..

భారత్‌మాల రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

గద్వాల, నవంబరు 5 ప్రభాతవార్త: మంగళవారం గట్టు మండలంలోని తప్పెట్ల మోరుసు, అరగిద్ద గ్రామంలో భారత్ మాల నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హైవే అథారిటీ అధికారులతో రహదారి నిర్మాణం సంబంధిత భూముల వివరాలను, భారత్ మాల రహదారి మ్యాపింగ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా రైతుల భూములకు సర్వీస్ రోడ్లు, కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సరిత రాణి, ఎన్‌హెచ్‌ఎఐ ఇంజనీర్ సురేందర్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్ , ఎస్పీ శ్రీనివాసరావు

రెచ్చగొట్టే ప్రసంగాలను నమ్మొద్దు..

- విద్యార్థి లోకానికి ముఖ్యమంత్రి సూచన
- డైట్,కాస్మొటిక్ చార్జీల పెంపుపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు
- ముఖ్యమంత్రితో పాటు ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

విద్యార్థులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వనపర్తిటౌన్ నవంబరు 05 ప్రభాతవార్త : విద్యార్థులు పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతూ తమ బంగారు భవిష్యత్తు కోసం బాటలు ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలే తప్పరెచ్చగొట్టే ప్రసంగాలను పట్టించుకోకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర విద్యార్థులతో లోకానికి సూచించినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో మంచిర్యాల నియోజకవర్గ విద్యార్థులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తాము తల్లిదండ్రులకు దూరంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ,వసతి గృహాల్లో, గురుకులాల్లో ఉంటూ చాలీచాలని డైట్, కాస్మోటిక్ చార్జీలతో ఇన్నాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాకు 40 శాతం 1330 రూపాయల వరకు చార్జీలను పెంచి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 లక్షల మంది విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని విద్యార్థులు ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఎమ్మెల్యే పెర్కొన్నారు. గత బిఆర్ఎస్ 10ఎళ్ల ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో విద్యా వ్యవస్థను అన్ని రకాలుగా పటిష్టపరిచి నాణ్యమైన విద్యాబోధన తోపాటు క్రీడ రంగాన్ని సైతం బలోపేతం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. స్కిల్ యూనివర్సిటీని ఐటీ ఐలను ఏటీసీలుగా మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు తో పాటు విద్యావ్యవస్థను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి యువజన సంఘాలు చొరవ చూపాలని,గంజాయి,డ్రగ్స్ వంటి వ్యసనాల బారిన పడొద్దని కోరారు. రాజకీయ పార్టీ రెచ్చగొట్టే ప్రకటనలను నమ్మొద్దని,విద్యార్థులు,నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి ,రంగారెడ్డి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ,మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సురేఖ ,ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.

పీజీ సెంటర్లను

బలోపేతం చేస్తాం..

ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్

విద్యార్థులతో మాట్లాడుతున్న వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 05 ప్రభాతవార్త : పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉన్న వనపర్తి పిజి సెంటర్, కొల్లాపూర్ పీజీ సెంటర్లను ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్, విసిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజి సెంటర్‌లో మౌలిక వసతులు కల్పన కోసం చర్యలు తీసుకుంటామని,మెయిన్ క్యాంపస్‌తో పాటు సమాంతరంగా పిజి సెంటర్లను అభివృద్ధి చేస్తామని, అధ్యాపకులు సమయ పాలన పాటించాలని, అల్మనాకును తూచా తప్పకుండా పాటించాలని గ్రామీణ విద్యార్థులు పరిశోధన వైపు దృష్టి మళ్లించాలని, విద్యార్థులు క్రమము తప్పకుండా తరగతులకు హాజరైతే, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, త్వరలో పిజి సెంటర్లలో ఉపాధి కల్పన కోర్సులు ప్రవేశపెడతామని అన్నారు. అనంతరం తరగతులలో ఉన్న విద్యార్థులతో అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విసి వెంట డైరెక్టర్ పీజీ సెంటర్ ప్రొ॥ జైపాల్‌రెడ్డి, ఆయా పిజి సెంటర్ల ప్రిన్సిపల్స్ డా.మార్క్ పోలోనియస్, డా. భగవంత్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 05 ప్రభాతవార్త: పత్తి రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి సూచించారు. మంగళవారం తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలోని ఓంకార్ ఇండ్రస్టీలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం అధకారులతో కలిసి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వెంటనే అప్రమత్తమై సీసీఐని రంగంలోకి దించిందన్నారు. సీసీ రైతుల నుంచి పత్తి మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7,521 కొనుగోలు చేస్తుందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, రైతులు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో సీసీఐకి పత్తి దిగుబడిని విక్రయించుకునేందుకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పత్తి దిగుబడికి తేమ 8 నుంచి 12శాతం మించకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రాంతీయ అధికారులు, ఫీల్డ్ అధికారులు డెవలప్ చేసిన కొత్త యాప్‌ను ఉపయోగించి కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ నిర్ధేశిత సమయాల్లో తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా రైతు గరిష్ట ధర పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తేమ శాతం ఎక్కవగా ఉన్న పత్తిని ప్రైవేటు కొనుగోలు దారులకు విక్రయించే సమయంలో గరిష్ట ధర పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రారంభోత్సవంలో సెంట్రల్ ఇన్‌చార్జి రోషన్, దూబే, అసిస్టెంట్ కిషన్, మార్కెట్ సెక్రటరీ రవికుమార్, మిల్ నిర్వాహకులు చిన్నపురెడ్డి, నవీన్, ఆనంద్‌రెడ్డి, రమణారావు, కౌన్సిలర్లు సునేంద్ర, కావలి శ్రీను, మాజీ సర్పంచ్ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

రైతు సంక్షేమాన్ని కోరే ప్రభుత్వం..

- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి

- అన్నాసాగర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

- వరి ధాన్యం కొనుగోలు పారదర్శకంగా ఉండాలి

భూత్పూర్,నవంబరు 5,ప్రభాతవార్త : తమ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కోరే ప్రభుత్వమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్) అన్నారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసిన 48గంటల్లోపే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేసే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.మంగళవారం ఎమ్మెల్యే జీఎంఆర్ భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు పండించిన వరి ధాన్యాన్ని తాలు పేరిట క్వింటాల్‌కు ఐదు కిలోల తరుగును తీసి రైతుకు తీరని నష్టాన్ని కల్గించిందని పేర్కొన్నారు.గతంలో రైతులు తాము పండించిన వరి ధాన్యం కల్లాల్లో కుప్పలుగా పోసుకుని కొనుగోలు కోసం పడిగాడ్పులు కాచేవారని,సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఇబ్బంధులు పడకుండా ఊరూరా వరి కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేసి,వారు పండించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి రైతుల ఇబ్బంధులు తొలగిస్తున్నారని అన్నారు.ఈ సీజన్ నుంచే సన్న వరి ధాన్యానికి బోనస్‌గా క్వింటాల్‌కు రు.500 ఇస్తున్నట్లు చెప్పారు.ఏవన్ గ్రేడ్ వడ్లకు క్వింటాల్‌కు రు.2320లు,సన్న వడ్లకు రు.2820లు మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, భూత్పూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డితో పాటు నాయకులు హరియా నాయక్,కొండయ్య,దెందు లక్ష్మికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నాసాగర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

వ్యవస్థీకృత నేరాలపై దృష్టి సారించాలి..

- ప్రజలకు పారదర్శక సేవలందించాలన్నా డిజిపి
- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన
- పోలీసు ఉన్నతాధికారులు, కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నేర సమీక్షా సమావేశం...
- తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ,డిఎస్పీ

వనపర్తిటౌన్, నవంబరు 05 ప్రభాతవార్త : వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం డిజిపి కార్యాలయం నుండి పోలీస్ ఉన్నతాధికారులు, పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారి దృశ్య నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ,నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ వివరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేకదృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పరి చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు.ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం,కమ్యూనీటీ పోలీంగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేర చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని, తద్వారా మంచి ఫలితాలు, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీసుశాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాలన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమస్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపుఎస్పీ,రాందాస్ తేజవాత్,వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు డిసిఆర్బి ఎస్సై,రవి ప్రకాష్, డిసిఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోరు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్‌లో మాట్లాడుతున్న డిజిపి జితేందర్

వేగవంతంగా జాతర

ఏర్పాట్లును పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి

జాతర ఏర్పాట్లను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

చిన్నచింతకుంట,నవంబరు 05 ప్రభాతవార్త : శ్రీ కురుమూర్తి స్వామి జాతర ఏర్పాట్లను అధికారులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి ఆదేశించారు. మంగళవారం జాతర ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం అలంకార ఉత్సవం, స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవానికి లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, దేవస్థాన ఈఓ మదనేశ్వర్‌రెడ్డిలను జాతర ఏర్పాట్లపై ఆరా తీశారు. జాతరలో మరుగుదొడ్ల పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. అంతకుముందు ఉమ్మడి మండల పరిధిలోని ముచ్చింతల, అప్పంపల్లి, చిన్నచింతకుంట, గ్రామాల్లోని వరిధాన్యం కుప్పలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చూడాలన్నారు.

కోటి గొంతుకల రుద్రవీణ దాశరథి..

బిజినపల్లి,నవంబరు 05 ప్రభాతవార్త : నా తెలంగాణ కోటి రతనాల వీణ నా తెలంగాణ కోటి గొంతుకల వీణ అంటూ నినదించిన ధిక్కారస్వరం నిజాం ప్రభుత్వంపై నిప్పులపై కాగిన దండోర దరువై సమాజ హితం కోసం సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యం చేసిన మహాకవి స్వాతంత్ర సమరయోధుడు అభ్యుదయ కవి మానవతా వాది దాశరథి కృష్ణమాచార్యులు అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్యుల 37వ వర్ధంతిని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ దాశరథి నిప్పురవ్వ లాంటి అక్షరాలతో కవిత్వమనే వైద్యం యుద్ధ నగారా మోగిస్తూ ఇప్పుడు దద్దరిల్లేలా సాహిత్య తిరుగుబాటు ఎగుంవేశాడు అన్నారు. తరతరాలుగా బూజుపట్టిన నిజాం పాలనపై సమరనాదం చేశాడు. నా పేరు ప్రజా కోటి నా ఊరు ప్రజావాణి అన్న కవితామూర్తి దాశరథి తన కవితలతో గేయాలతో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు దాశరథి అన్నారు. కార్యక్రమంలో శ్రీధర్,రాజప్ప, మహ్మద్, అశోక్‌కుమార్, కొములయ్య శ్రీకాంత్‌రెడ్డి, ఇందుమతి, ఊర్మిళ విద్యార్థులు పాల్గొన్నారు.

దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతిలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జిల్లా ఆసుపత్రిలో సదరం క్యాంపులు..

గద్వాల, నవంబరు 5 ప్రభాతవార్త: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అర్హత గల వికలాంగులకు సర్టిఫికెట్ కొత్తవి, రెన్యువల్ కొరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంప్ ఈ నెల మొత్తం ప్రతి మంగళ, బుధ, శుక్ర వారాలలో నిర్వహిస్తున్నట్లు అర్హత గల వికలాంగులు సర్టిఫికెట్స్ కొత్తవి తీసుకోవడానికి ముందే మీసేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ హస్పిటల్ నందు హజరు కావాలని హజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపు లు ఈ నెల 12,19,26వ తేదీన శారీరక వికలత్వం కంటి వికలత్వం గల వారికి 7,14,21,28 తేదీలలో శారీరక మానసిక, చెవిటి, మూగ వికలత్వం వారికి 8,22,29 తేదీలలో చెవిటి, మూగ వికలత్వం గల వారికి క్యాంపులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

గ్రామాలలో పరిశుభ్రతపై దృష్టి సారించాలి..

ఉప్పునుంతల,నవంబరు05 ప్రభాతవార్త :గ్రామాలలో పరిశుభ్రత లోపించకుండా చర్యలు తీసుకున్నందుకు ఆశా కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో పరిశుభ్రత పట్ల దృష్టి సారించాలని వైద్యాధికారిణి డా. స్వప్న సూచించారు. మంగళవారం స్థానిక ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాలలో జ్వరాలు, డెంగ్యూ ఫీవర్ లాంటి విషజ్వరాలు ప్రబలకుండా ఆశా కార్యకర్తలు గ్రామాలలో అపరిశుభ్రత తొలగించే విధంగా కృషి చేయాలని ఆమె సూచించారు. అదే విధంగా మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసేందుకు పంచాయతీ కార్యదర్శులకు సూచించాలని వైద్యాధికారిణి డా.స్వప్న పలు సూచనలు, సలహాలు అందించారు. ఆశా కార్యకర్తల సమావేశంలో వైద్యాధికారిణి డా.స్వప్న, సూపర్‌వైజర్ ప్రభావతి, మధునాయక్, దేవి, శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశాకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డా.స్వప్న

బాధితులకు ఫోన్లు అందజేసిన ఎస్సై...

ఆత్మకూరు నవంబరు 05 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి చెందిన రఫీక్ ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామనికి చెందిన వినయ్ కుమార్‌లు గత నెలలో వేరువేరు ప్రాంతాలకు ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా మొబైల్‌ఫోన్లు పడి పోవడంతో తక్షణమే వారు ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆత్మకూరు ఎస్సై నరేందర్ తక్షణమే స్పందించి సీఐఆర్ డేటా సహాయంతో పోగొట్టుకు పోయిన ఫోన్లను ట్రేస్ చేసి చకచక్యంగా ఫోన్లను స్వాధీన పరచుకొని మంగళవారం రోజు ఫోన్లు పోగొట్టుకుపోయిన బాధితులకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫోన్లు పోగొట్టుకుపోయిన బాధితులు ఎవరైనా ఉంటే తక్షణమే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి సీఐఆర్ డేటా ఆధారంగా న్యాయం చేసేందుకు యుద్ధ ప్రాతిపదికల తాము చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో బాధితులకు ఫోన్లు అందజేస్తున్న ఎస్సై నరేందర్

మోటివేషనల్ స్వీకర్‌గా ప్రతిభను చాటిన పుట్టపాక అశోక్ కుమార్

వనపర్తి టౌన్ నవంబరు 05 ప్రభాతవార్త : మోటివేషనల్ స్వీకర్‌గా తన ప్రతిభను చాటిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ నీ ఆదివారం అందుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రుల కు సొంత గ్రామామైన వనపర్తి జిల్లా పాన్‌గల్ మండల్ శాఖ పూర్ గ్రామానికి పేరు ప్రాఖ్యతలు తీసుకొచ్చారు. పుట్టపాక అశోక్ కుమార్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ మాస్టర్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 28 రోజుల పాటు ఆన్లైన్‌లో ట్రైన్ ద ట్రైనర్ టి టి టి డబల్ ఎస్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ క్లాసులు విని హైదరాబాదులోని గ్రాండ్ మినర్వా హోటల్ లో రెండు రోజులపాటు ఆఫ్ ట్రైన్ ట్రైనింగ్ తీసుకొని అక్కడ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి కె.వి ప్రదీప్ చేతుల మీదుగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ అందుకున్నారు. అదే విధంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మిస్టర్ శ్యామ్ రాథోడ్ అలాగే ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ పెరుమండ్ల శ్రీనివాస్ అలాగే టిటిడి డబ్ల్యూ రవీంద్ర ట్రైనర్ వర్క్ షాప్ ఇంచార్జి మిస్టర్ రామ్ లోక ప్రముఖుల ఆధ్వర్యం లో మిస్టర్ పుట్టపాక అశోక్‌కుమార్ 183బ్యాచ్‌లో ట్రైనర్‌గా లాగే మోటివేషనల్‌గా సర్టిఫైడ్ అందుకున్నారు.

మోటివేటర్ గంప నాగేశ్వరరావు చేత సర్టిఫికేట్ అందుకుంటున్న అశోక్ కుమార్

సిఇఈఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ రికవరీలో రాష్ట్రంలో గద్వాల జిల్లాకు 5వ స్థానం

పోలీసులను అభినందించిన రాష్ట్ర డిజిపి జితేందర్

గద్వాల, నవంబరు 5 ప్రభాతవార్త: దొంగిలించబడిన, పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల రికవరీలో జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీసులు ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా మంగళవారం ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లా పరిధిలో ఏప్రిల్ 2023 నుండి అక్టోబరు 2024 వరకు జిల్లా వ్యాప్తంగా 948 సెల్‌ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకుని సెల్‌ఫోన్ యజమానులకు అందజేయడం జరిగింది. సెల్‌ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో ఉత్తమప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రశంసా పత్రాన్ని డిజిపి ఐటీ సెల్ ఇంచార్జి ఎస్సై రజితకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సెల్‌ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ సిఇఈఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఇఐఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. సిఈఐఆర్ ద్వారా ఎక్కువ మొత్తంలో మొబైల్ రికవరీ చేసి జిల్లా ను 5వస్థానంలో నిలిపిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు అభినందించారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న ఐటీ సెల్ ఎస్ఐ రజిత

ధాన్యం కొనుగోలులో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి

వనపర్తిటౌన్ నవంబరు 05 ప్రభాతవార్త : వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు మరోసారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎఫ్ఏక్యూ నిబంధనలు పాటించాలని, గతంలో చేసిన పొరపాట్లను పునరావృతం చేయకూడదని ఆదేశించారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుంబా టార్పాలిన్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. సన్నాలకు, దొడ్డు వడ్లకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి పీపీసీ దగ్గర అన్ని వివరాలతో బ్యానర్ ఏర్పాటు చేయాలన్నారు. బుధవారానికి అన్ని పీపీసీలను ప్రారంభించాలని ఆదేశించారు సన్నాలకు, దొడ్లు వడ్ల బస్తాలకు ప్రత్యేకమైన మార్కింగ్ ఉంటుందని అది పక్కాగా వేయాలన్నారు.ప్రతి చిన్న సమాచారాన్ని, ఎప్పటికప్పుడు వెబ్సైటులో ఎంట్రీ చేయాలని సూచించారు.రైతులు వడ్లు పీపీసీకి తెచ్చిన తర్వాత టోకెన్స్ ఇచ్చి వాటి ఆధారంగా బరువు కొలిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.రైతులు నష్టపోకుండా వారికి అన్ని విషయాలు సమగ్రంగా గౌడ్ చేయాలని సైచించారు.సన్నాలకి తేమశాతం 14 మించకూడదని,పక్కాగా చెక్ చేయాలని చెప్పారు. ధాన్యాన్ని కొనుగొలు చేసిన తర్వాతటాబ్ ఎంట్రీ చేసి,ట్రక్ షీట్ పూర్తిచేయడంతో పాటు, ఒపీఎంఎస్‌లో ఎంట్రీ చేయాలన్నారు. ఎక్కడైనా పీపీసీలలో సరిగ్గా నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు.అదేవిధంగా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కంప్లైంట్స్ రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

ఈ సమావేశంలో డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్,సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, ఏపీఎం లు, ఐకేపీ కేంద్రాల ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు. హాజరైన జిల్లా ఉన్నతాధికారులు

మేలురకం విత్తనాలు వాడితే అధిక దిగుబడి సాధించవచ్చు

మహేంద్ర కంపెనీ ఏరియా మేనేజర్ శ్రీనివాస్‌రావు

ఉప్పునుంతల,నవంబరు 05 ప్రభాతవార్త : రైతులు మేలురకం సన్నరకం పంట సాగు చేసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చని మహేంద్ర కంపెనీ ఏరియా మేనేజర్ శ్రీనివాస్‌రావు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి, కట్ట చంద్రారెడ్డి అనే రైతుల వ్యవసాయ పొలంలో ఎంపిఆర్ 505 వరిరకం, ఎపి ఆర్ 909 వరి రకం సన్నరకం పంట సాగు చేశారు. రైతుల వ్యవసాయ క్షేత్రంలో క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తూ మహేంద్ర కంపెనీకి సన్నరకం వరి పంటసాగు చేసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చని, తక్కువ సమయంలో ఎక్కువ పంట దిగుబడి వస్తుందని ఆయన సూచించారు. అధిక శాతం తెగుళ్ల బారినపడే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు వర్షాకాలంలో ఈ పంట 120 రోజులకే చేతికి వస్తుందని మహేంద్ర కంపెనీ ఏరియా మేనేజర్ శ్రీనివాస్‌రావు క్షేత్రస్థాయి పరిశీలనకు హాజరైన రైతులకు సన్నరకం వరిపంట వాటి గుణగణాలను రైతులకు అవగాహన కల్పించారు. ఇట్టి విత్తనాలు స్థానికంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఉప్పునుంతల (సింగిల్ విండో) కార్యాలయంలో ఈ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏరియా మేనేజర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహెంద్ర కంపెనీ ఏరియా మేనేజర్ శ్రీనివాసరావుతో పాటు ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్‌రెడ్డి స్థానిక రైతులు మాజీసింగిల్ విండో ఛైర్మన్, ప్రస్తుత సింగిల్‌విండో ఛైర్మన్, విండో డైరెక్టర్ మడ్డు నరెందర్‌రెడ్డి, కట్ట చంద్రారెడ్డి, కొత్త చిన్నజంగిరెడ్డి, తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి, కట్ట అనంతరెడ్డి, కదిరే కృష్ణయ్య, దుడ్డు ఎల్లయ్య, పాతుకుల రామచంద్రయ్య, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, మేకల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న కంపెనీ సిబ్బంది

దేశంలో సెక్యులర్ భావాల విచ్ఛినానికి బిజెపి కుట్ర

సిపిఐ జిల్లా కార్యదర్శి, విజయరాములు

అమరచింత నవంబరు 05 ప్రభాతవార్త : దేశంలో బిజెపి ప్రభుత్వం సెక్యులర్ భావాలను విచ్ఛినానికి కుట్ర పండుతుందని వనపర్తి జిల్లా సిపిఐ జిల్లాకార్యదర్శి.విజయరాములు అన్నారు.మంగళవారం అమరచింత పట్టణంలోని బీసీ కాలనీలో పద్మశాలి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సిపిఐ పట్టణ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై, విజయ రాములు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి ఏర్పడిన అభివృద్ధిపై మోడీ ప్రభుత్వం దృష్టిసారించకుండా దేశంలో ఉన్న సెక్యులర్ భావాలను దెబ్బతీయడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పండుతుందన్నారు. కేంద్రప్రభుత్వం ఏడాదికి కోటిఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు.అలాగే దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు మోదీ ప్రభుత్వం అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న కార్మిక రైతు హక్కులను పూర్తిగా కాలరాస్తుందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిష్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాల సందర్భంగా కమ్యూనిష్టు కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం ,సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్, గొల్ల రఘు ,శ్యాంసుందర్ ,కుతుబ్ ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి విజయరాములు

ముఖ్యమంత్రి తీరును ఎండగడదాం : ఎమ్మార్పీఎస్ నేతల వెల్లడి

ఆత్మకూరు నవంబరు 05 ప్రభాతవార్త: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీకోర్టు తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణను దేశంలోనే తొలిసారిగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చి నేడు మాదిగలను వంచనకు గురి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరును ఎండగడదామని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి సోంబాబు ఎంపీఎస్ జిల్లాఅధ్యక్షులు అధ్యపాకు లక్ష్మణ్ తదితరులు వెల్లడించారు.ఈ నెల 7న మహబూబ్‌నగర్ పట్టణంలో జరగనున్న మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలంటూ మంగళవారం రోజు ఆత్మకూరు మండలంలోని మోట్లంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఏబిసిడి వర్గీకరణ చేపట్టకపోవడంతో మాదిగలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని మాల ఒత్తిడి మేరకు ముఖ్యమంత్రి మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నారని వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తర్పు అనంతరం మొట్టమొదటిసారిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మహబూబ్‌నగర్ పట్టణానికి వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదిగలు వేలాదిగా తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమానికి ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండు శ్రీను అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మధ్యపాక లక్ష్మణ్ మాసన్న,జానకిరాములు,జాంగిర్, గోపి ,అశోక్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రైతులు వరి కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

కోయిల్‌కొండ,నవంబరు 05 ప్రభాతవార్త : మండలంలో వరి పంటలు పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు.మండలంలో ఉన్న ఆచార్యపూర్, కోయిల్‌కొండ, ఇబ్రహీంనగర్,వీరంపల్లి,సూరారం,శేరి వెంకటాపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు తేమ శాతం తక్కువగా ఉండి వరిధాన్యం తీసుకురావాలని సూచించారు. క్వింటాలుకు మద్దతు ధర రూ. 2330 చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా సన్నరకం వరిధాన్యానికి 500ల బోనస్ రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో తహసిల్దార్ రాజగణేష్, ఎంపిడిఓ కాలప్ప, ఐకెపి ఎపిఎం మల్లేష్, మండల వ్యవసాయ అధికారి రాంపాల్, ఏఈఓ కొండారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్‌కుమార్, సత్యపాలిరెడ్డి, పి. శేఖర్, రవినాయక్, విఠల్‌నాయక్, రామస్వామి, వెంకటేష్ యాదవ్, సిసిలు నరేష్, కేశవులు, విఓఎలు చెన్నయ్య, రాజు, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్

కబడ్డీ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన రేడియంట్ స్కూల్ విద్యార్థులు

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్,నవంబరు 05 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జోనల్ స్థాయికి సంబంధించిన 68వ ఎస్‌జిఎఫ్ కబడ్డి అండర్ 14 బాలుర విభాగంలో జరిగిన టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌లో రేడియంట్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు హరీష్, విశాల్ స్టేట్ లెవల్ కబడ్డి టీంకు ఎంపిక కావడం జరిగింది. విద్యార్థుల ఎంపికపై పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ బాల్‌రాజ్‌రెడ్డి, డైరెక్టర్ బాల్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ భీంరెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

భూత్పూర్ పీహెచ్‌సీలో ఆశా డే..

ఆశా వర్కర్లకు సూచనలిస్తున్న ఎంఓ డాక్టర్ రబ్

భూత్పూర్,నవంబర్ 5,ప్రభాతవార్త : భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో మంగళవారం ఆశా డేను ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులు,ఉద్యోగులు,సిబ్బంధి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ రబ్ పాల్గొని మాట్లాడుతూ ఆశావర్కర్లు,కార్యకర్తలు,హెల్త్ అసిస్టెంట్లు గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సకల సౌకర్యాలున్న ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేటట్లు చూడాలన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డ పట్ల తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా తెలియజేయాలని డాక్టర్ రబ్ సూచించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అయూబ్ ఖాన్‌తో పాటు ఆశా వర్కర్లు ఇతర ఆరోగ్య సిబ్బంధి పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు

రేవంత్‌రెడ్డిని కలిసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

ఇటిక్యాల,నవంబరు 05 ప్రభాతవార్త : అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి, ఐజ మున్సిపాలిటీ లను అభివృద్ధి చేసేం దుకు మున్సిపల్ కమిషనర్లు లేకపోవడం వలన అభివృద్ధి పనుల కు ఇబ్బందు లు ఉన్న విషయాన్ని అలాగే మున్సిపా లిటీలు అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంగళవారం ఏఐపిపి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమా ర్, వడ్డేపల్లి మున్సిపల్ వైస్ ఛైర్మన్ సుజాత రామకృష్ణారెడ్డి, జోగులాంబ ఆలయ ధర్మకర్త సభ్యులు రామాపురం జగన్‌గౌ డ్‌లతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ విన్నపం మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారితో మాట్లాడి మున్సిపాలిటీల లో కమిషనర్లను త్వరగా నియమిస్తామని అలాగే మున్సిపాలి టీ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత..

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి

గద్వాల, నవంబరు 5 ప్రభాతవార్త: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, పిల్లలు చదువుకునేలా ప్రోత్సాహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి అన్నారు. మంగళవారం గద్వాల మండలంలోని గుంటిపల్లి, రేకులపల్లి గ్రామాల్లో బాల కార్మిక వ్యవస్థను నియంత్రించేందుకు పత్తి , మిరప పొలాల్లో ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి చిన్నారికి విద్య చాలా అవసరం, చిన్న వయసులోనే పని చేయడం కాకుండా పాఠశాలలో ఉండి భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. పర్యటనలో భాగంగా పంట పొలాల్లో 18 ఏళ్ల లోపు వయసున్న చిన్నారులు పనిచేస్తున్నట్టు గుర్తించారు. వెంటనే వారి వివరాలు సేకరించి, పరిస్థితులను సమీక్షించారు.చిన్నారులు పనిచేయడం కాకుండా విద్యను కొనసాగించడం అత్యవసరం అని అన్నారు. చిన్నారులను గుంటిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ప్రధాన ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామ పెద్దలతో కలిసి బాల్య కార్మికత్వం వల్ల విద్యను వదిలి వెళ్తున్న చిన్నారుల సమస్యలపై చర్చించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను, పంట పొలాల్లో, పత్తి లేదా ఇతర కంపెనీలలో పని చేయడానికి పంపకూడదని అన్నారు. బాల్య కార్మికులను నియమించడం చట్టవిరుద్ధమని ఇలాంటి సందర్భాలలో చట్టపరమైన

కబడ్డీ పోటీలకు ఎన్నికైన విద్యార్థులకు సన్మానం

విద్యార్థులకు సన్మానం చేస్తున్న ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు

పెబ్బేరు నవంబరు 05 ప్రభాతవార్త: ఉమ్మడి పెబ్బేరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్14 బాలకల కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ చేసిన చదువుతోపాటు క్రీడలలో కూడా మంచి నైపుణ్యం ఉండాలి, ఆడపిల్ల అంటే అబల కాదు సబల అని నిరూపిస్తూ నేటి సమాజంలో మగ వారితో పోటీపడుతూ ఆడవారు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారు. మంగళవారం శ్రీరంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం జరిగింది.విద్యార్థులను సన్మానించడం మాకు చాలా ఆనందంగా ఉంది అని, మీ గెలుపుకు నిజంగా మీ విశ్వాసం, నమ్మకం, ఎంతో పట్టు దలతో ఇవి ఏవి కోల్పోకుండా ధైర్యంగా ముందుకు వెళ్లడం చాలా హర్షించదగ్గ విషయమని అందుకే వనపర్తి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల నుండి రాష్ట్ర స్థాయి పోటీలు కబడ్డీ పోటీలకు రజిత, శ్రావణి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్, ఆశన్న, పర్వతాలు, రవి, శ్రీనివాసులు, చంద్రయ్య, ఎస్సీ ఫెడరేషన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయానికి దాతల సహకరం

పెబ్బేరు నవంబరు05 ప్రభాతవార్త: పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో అయ్యప్ప స్వామి భక్తులు రోజు రోజుకు దీక్షాపరుల సంఖ్య పెరుగు తున్న నేపథ్యంలో స్వాములకు, వచ్చే భక్తులకు సౌకర్యాలదృష్ట శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాల యంలో ఆలయ నిర్మాణంలో భాగంగా బాత్రూమ్ నిర్మాణం కోసం ఆలయం ఎదురు భాగాన ప్రత్యేక స్థలంను కొనుగోలు చేసి అయ్యప్ప స్వామి దీక్ష స్వాములకు, వచ్చే భక్తులకు బాత్రూంల నిర్మాణం కోసం ఆలయ కమిటీ సభ్యులు దాతలను కోరగా వెంటనే కొంత మంది అయ్యప్ప స్వాములు స్పందించి బాసిరెడ్డి,రాఘవేందర్‌రెడ్డి(25,000/-),చిన్నమద్దిలేటి(10,116/-),ఏ.ఈ రమేష్ నాయుడు(10,000/-), దిలీప్‌రెడ్డి5,116/- (మొబైల్ షాప్),ఆర్మీ ఖాదర్ (50 సిమెంట్ సంచులు) దాతలుగా ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్ మాట్లాడుతూ ఎవరైనా భక్తులు నిర్మాణానికి దాతలుగా భాగస్వా ములు అవ్వాలనుకున్నవారు ముందుకు వచ్చి తమకు తొచిన ధన రూపేనా,వస్తువు రూపేనా విరాళాలు ఇచ్చి అప్పయ్య స్వామి కృపకు పాత్రులు కాగలరని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

బ్యాంకులలో, ఏటిఎంల వద్ద లావాదేవీలు చేసే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి

ఎటిఎంల వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులు

నారాయణపేట టౌన్,నవంబరు 05 ప్రభాతవార్త: బ్యాంకులలో, ఏటి ఎంల వద్ద లావాదేవీలు చేసే కస్ట మర్లు అప్రమత్తంగా ఉండాలని సిఐ శివశంకర్ అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం సిఐ శివశంకర్ ఆధ్వ ర్యంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఎస్‌బిఐ బ్యాంక్ పరిస రాల్లో ఉన్న వారిని ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తోఆకస్మికంగా తనిఖీలు నిర్వ హించారు.ఈ సందర్భంగా సిఐ,ఎస్సైలు మాట్లాడుతూ బ్యాంకులలో, ఏటిఎంల వద్ద ప్రతిరోజు లావా దేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తంలో డబ్బులు డ్రా చేసే సమ యంలో, తీసుకుని వెళ్లే సమయంలో నిర్లక్ష్యంగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

లింగాల,నవంబరు 05 ప్రభాతవార్త: క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ బాలస్వామి, పిడి వెంకటేశ్వర్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా జరిగిన క్రీడల్లో పాఠశాల విద్యార్థులు బి.భాను ప్రసాద్ 400మీ, గణేష్200మీ. డి.సంతో ష్ 1500మీ కె. ఉదయ్‌కిరణ్ అనే విద్యార్థులు హైజంప్ క్రీడల్లో ఉత్సాహంగా ఆడి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో పీఈటీ నారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

వనపర్తి టౌన్ నవంబరు 05 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను ఏజెన్సీల విధానంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికు లందరినీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పర్మి నెంట్ చేయాలని తెలంగాణ మెడి కల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీ యూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అనుబంధ ఎం సి హెచ్ లో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికుల సమావేశం ఏర్పాటు చేసి ఆస్పత్రి కార్మికుల సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస వేత నాలకు నోచుకోక దశాబ్దాల తరబడి పారిశుద్ధ్య భద్రత పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు వెట్టికి గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా కార్మికులకు సరైన పద్ధతిలో వేతనాలు పెంచ లేదని దీనితో కార్మికులు తీవ్రమైన ఆర్థిక శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేసి సాధించుకున్న జీఓ నెంబర్ 21 ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గవర్నర్ సంతకాలతో గెజిట్ అయిన జీఓ అమలు చేయలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మానవత దృక్పథంతో రోగులమలమూత్రాలు ఎత్తిపోసి వెలకట్టలేని సేవలందిస్తున్న ప్రభుత్వ వైద్యరంగం కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను ఉద్యోగులందరీని క్రమబద్ధి కరించాలని కోరారు. ఐహెచ్ఎఫ్ఎం ఎస్ ద్వారా ఎంపికైన ఆస్పత్రుల ఏజెన్సీల కాంట్రాక్టర్లు జీఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐలు చెల్లించకుండా అడ్డగోలుగా దోచుకుంటున్నారని ద్వజమెత్తారు ఆస్పత్రులలోకార్మికులకు భద్రత,ఇతర సౌకర్యాలుఅందే విధంగాచర్యలు తీసుకోవాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులుకవిత,రాణి,అనిత,ప్రేమ కుమారి,మంజుల, మహేశ్వరి, భాగ్యమ్మ, చంద్రకళ, తిరుప తయ్య,రాములమ్మ, సుజాత,మహేష్, ఆనంద్,శ్రీహరి, బాను ప్రకాష్, చంద్రశేఖర్,కృష్ణ పాల్గొన్నారు.

జిల్లాను సస్యశ్యామలం చేయాలి

■ సిపిఎం జిల్లా కార్యదర్శి జి. వెంకట్రాంరెడ్డి

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

మక్తల్,నవంబరు 05 ప్రభాతవార్త : మక్తల్, కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించి జిల్లాను సస్య శ్యామలం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా ద్వితీయ మహాసభలు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నవంబర్ 3,4 తేదీలలో రెండు రోజుల పాటు విజయవంతంగా జరిగాయని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందు ఉంచేందుకు మహాసభలో 12 తీర్మాణాలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంజ నీరింగ్, పీజీ, కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. భూత్పూర్, నేరెడుగాం గ్రామాలకు నిర్వా సితులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మక్తల్, నారాయణపేట రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలన్నారు. కృష్ణ, వికారాబాద్ రైల్వే లైన్ మంజూరు చేయడంతో పాటు మక్తల్ నియో జకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా గుర్తించాలన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు గోవిందరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక: సిపిఎంజిల్లా నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఎన్నుకు న్నారు.జిల్లా కార్యదర్శిగా జి. వెంకటరామిరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులుగా గోపాల్, అంజిలాగౌడ్, పుంజ నూరు ఆంజనేయులు, బాల్‌రామ్, జిల్లా కమిటి సభ్యులుగా గోవిందరాజ్, కాశన్న, నరహరి, అశోక్, బాలప్ప,దస్తప్ప,బొమ్మన్‌పాడుబల్‌రామ్,మహ్మద్‌అలలీ,శివకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గద్వాల ప్రజలు కష్టాల్లో ఉంటే

విదేశాల్లో గద్వాల ఎమ్మెల్యే జల్సాలు

◆ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కురువ విజయ్‌కుమార్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజయ్‌కుమార్

గద్వాల నవంబరు 5 ప్రభాతవార్త: గద్వాల ప్రజలు తీవ్ర ఇబ్బం దులలో ఉంటే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాత్రం ప్రభుత్వ సొమ్ముతో విదేశీ జల్సాలు చేస్తున్నారని దానికి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ముఠానాయకుడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుర్వ విజయ్‌కుమార్ దుయ్యబట్టారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో లండన్లో అంతర్జాతీయ టూరిజం ఎక్స్పోలో తెలంగాణ టూరిజం శాఖ తరపున స్టాల్ ఏర్పాటు చేస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 5మంది ఎమ్మెల్యేలకు ఏమి పని డా.కు రువ విజయ్‌కుమార్ ప్రశ్నించారు. బిజ్వారం గ్రామానికి చెందిన బీసీ కులానికి చెందిన వడ్డే రాజేశ్వరి మృతికి కారణమైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోదరుడు బండ్ల రాజశేఖర్ రెడ్డిని కాపాడటం కోసం పోలీసులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అరెస్టు కాకుండా చేస్తున్న ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కూడా ఈ కేసులో ఎ2గా చేర్చి శిక్షించాలని ప్రభుత్వాన్ని విజయ్ కుమార్ డిమాండు చేశారు. నడిగడ్డలో బండ్ల కుటుంబం చేతిలో ఇప్పటికే అనేక మందిఅమాయక ప్రజలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన పేదవారి శవాలకు వెలకట్టే బండ్ల కుటుంబాన్ని పీడీ యాక్టు పెట్టి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఒకవేళ రాజేశ్వరి మృతి వెనుక ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి లేకపోతే ఇప్పటివరకు అమ్మాయి కుటుంబ సభ్యులను ఎందుకు పరామర్శించలేద న్నారు. అదే విధంగా నిందితుడిని అరెస్టు చేయమని పోలీసులను ఎందుకు డిమాండు చేయడం లేదు అని విజయ్ ప్రశ్నించారు. అసలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి, కాంగ్రెస్ పార్టీ లోకి ఎందుకు వెళ్లాడని ప్రశ్నించారు. మళ్ళీ నేను బీఆర్ఎస్ లోకి ఎప్పుడైనా వెళుతాను అని అంటున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. నేను ఒక్కటే అడుగుతున్నా ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీనా? కాంగ్రెస్ పార్టీనా? నీవు ఆగట్టున ఉంటావా? ఈగట్టున ఉంటావా? ప్రజలకు చెప్పాలన్నారు. నీకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజలకు సమాధానం చెప్పు అన్నారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు సంబంధించిన డాక్యుమెంట్లను వెంటనే పార్టీ అధిష్టానానికి హ్యాండ్ ఓవర్ చేయాలని కురువ విజయ్‌కుమార్ డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, మంద మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, బీచుపల్లి మాత్తళి రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యకు అవసరమైన అన్ని సౌకర్యాలు కలవు

వైద్య వృత్తి మానవత్వ విలువలతో కూడిన ఉన్నతమైన వృత్తి : ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని

వైద్య విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని

వనపర్తి రూరల్ నవంబరు 05 ప్రభాతవార్త: వైద్య విద్యా మాన వత్వ విలువలతో కూడిన ఉన్నత వృత్తి అని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వం వైద్యకశాళాలలో ప్రిన్సి పల్ డాక్టర్ సునందిని ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవ త్సర నూతన విద్యార్థులు వారి విద్యార్థులు తల్లిదండ్రులు,కళాశాల బోధన సిబ్బంది, సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని మాట్లాడుతూ క్రమ శిక్షణ, పట్టుదల,నిజాయితీతో వైద్య విద్యాను అభ్యసించి భవిష్య త్తులో మానవత్వ విలువలు, కల్పనత్వం, వైద్య వృత్తిలో నిష్ణాతు లవ్వాలని ఆకాంక్షించారు. అహ్లాద వాతావరణం గల వనపర్తి వైద్య కళాశాలలోసీటు సాధించడం అదృష్టంగా భావించాలన్నారు. గాంధీ,ఉస్మానీయా వంటి పేరు మెసిన కళాశాలలో తమకు సీటు రాలేదని దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు.2022 సంవ త్సరంలో ప్రారంభమైన వనపర్తి వైద్య కళాశాల నేషనల్ మెడికల్ కౌన్సిల్‌చే వరుసగా గుర్తింపు పొందిందని, వైద్య విద్యాకు అవస రమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గత మూడు సంవత్సరాలుగా దేశం నలుమూలల వివిధ రాష్ట్రాలకు చెందినవిద్యార్థులు ఇక్కడ విద్యనుఅభ్యసిస్తున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో వనపర్తి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రంగారావు, ఆనాటమి హెచ్ఓడి, వైస్ ప్రిన్సిపల్ రోహిణి దేవి, కళాశాల ప్రొఫెసర్‌లు, విద్యార్థులు,విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హాజరైన వైద్య విద్యార్థులు

రైతు ఆత్మహత్య

ఖిల్లాఘణపురం, నవంబరు 05 ప్రభాతవార్త: వ్యవసాయ పొలా లకు బాట విషయంలో దాయాదులు వేధిస్తున్నారని ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ గౌడ్ కథనం ప్రకారం మండల పరిధిలోని ఉప్పర పల్లి గ్రామానికి చెందిన మందడి వరదారెడ్డి వయస్సు 52 సంవత్సరాలు మృతుడి వ్యవసాయ పొలంలో బాట విషయం లో తన పాలివాళ్లు వేదిస్తున్నారు. ఈ నెల నాలుగవ తేదీన ఉద యం 10 గంటల సమయంలో పోలం దగ్గరకు వెళుతున్నానని కుటుంబ సభ్యులతో చెప్పి దయాధులు బాట విషయంలో వేధిస్తున్నారని తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఓ సెల్ఫీ వీడియో రికార్డు చేసి మృతి చెందాడు, మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సిపిఎం పాన్‌గల్ మండల కార్యదర్శిగా ఎం బాల్యనాయక్

పాన్‌గల్ నవంబరు 05 ప్రభాతవార్త : సిపిఎం పార్టీ పాన్‌గల్ మండల కార్యదర్శిగా ఎంబాల్యనాయక్ ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. మంగళవారం మండల కేంద్రంలో జరుగుతున్న సిపిఎం 8వ మహాసభ ల ముగింపు సమావేశాలు విజయ వంతంగా ముగిసాయి. 11 మందితో మండల కమిటీ సభ్యు లుగా నూతన కార్యవర్గం ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ సిపిఎం జిల్లా కార్యదర్శి ఏం డి జబ్బార్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పాన్‌గల్ మండల కార్యదర్శిగా బాల్య నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల బాల్యనాయక్ అభినందనలు తెలిపారు. 11 మంది సభ్యు లుగా వి అనిత తెల్లరాళ్లపల్లి తండా మండల కృష్ణయ్య, జము లయ్య తెల్లరాళ్ల పల్లి, కేతిపల్లి గ్రామానికి చెందిన భీమయ్య, బుసిరెడ్డి పల్లి గ్రామానికిచెందిన సూర్యవంశం రాము, రేమద్దుల గ్రామానికి చెందిన ఏంవెంకటయ్య, జివెంకటయ్య, భగత్, అంజనేయులు,భాస్కర్ మండల కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం బాల్యనాయక్‌మాట్లాడుతూ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన మండల కమిటీ జిల్లా కమిటీకి అభినందనలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహి స్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగాప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

నేటి నుంచి సమగ్ర ఇంటింటి సర్వేలో ఉపాధ్యాయులు

వెల్దండ, నవంబరు 05 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుల గణన సర్వేలో మండలంలోని ఎస్జీటీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులుపాల్గొంటున్నారని ఎంఈఓ చంద్రుడు తెలిపారు. ఎమ్మా ర్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ చంద్రుడు మాట్లాడుతూ ఉదయం9గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేసి మధ్యా హ్నం తర్వాతఎస్జీటీ ఉపాధ్యాయులు సమగ్ర సర్వేలో పాల్గొనా లన్నారు.సమగ్రసర్వేలోతప్పుడు లేకుండా చేపట్టాలన్నారు.

పెయిడ్ ఆర్టిస్టులతో మాజీ మంత్రి డ్రామాలు

■ ఒక సీనియర్ ఐపిఎస్ అధికారి శ్రీకాంత్‌గౌడ్‌ను పరామర్శించడానికి రావడం సరికాదు ■ టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్

మాట్లాడుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 05 ప్రభాతవార్త: మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సోదరుడు శ్రీకాంత్‌గౌడ్ పట్టణంలోని 523 సర్వే నంబర్‌లో అంధులు, వికలాంగులు నిరుపేద కుటుంబాలకు చెందిన ప్లాట్‌లలో అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ పట్టా లు సృష్టించి ప్లాట్లు అమ్ముకున్న నీచమైన కేసులో జైల్లో ఉంటే ఆ దుర్మార్గాన్ని పరామర్శించడానికి మాజీ మంత్రి పెయిడ్ ఆర్టిస్టులతో డ్రామాలు చేస్తున్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ ఆరోపించారు.మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్‌గౌడ్ జైల్లో ఉండడాన్ని జీర్ణించుకోలేని మాజీ మంత్రి పిచ్చిపట్టి ప్రవర్తిస్తున్నాడని రోజుకో పెయిడ్ ఆర్టిస్టులు తీసుకొచ్చి పాలమూరు ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శిం చారు. ఒక సీనియర్ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ మంత్రి మాటలు విని శ్రీకాంత్‌గౌడ్‌ను పరామర్శించడానికి రావడం కరెక్ట్ కాదని అతనిపై కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి స్థాయి నుండి మా వరకు ఒక మంచి గౌరవం, అభిమానం ఉం దని, పాలమూరు రాజకీయాల్లో వేలుపెట్టి తన స్థాయిని దిగజార్చు కున్నారని విమర్శించారు. మాజీ మంత్రి మాటలు విని ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ మాట్లాడితే మీ పాపాల చిట్ట బట్టబయలు చేస్తామని సున్నితంగా హెచ్చరించారు. నాడు మాజీమంత్రి అధికారంలో ఉన్న ప్పుడు పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది నిజం కాదాఅని ఆయన ప్రశ్నించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని మాజీ మంత్రి తనహయాంలో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నగ్నంగా పోలీసులతో కొట్టించి వీడియోలు తీసిన ఘటనలు పాలమూరు ప్రజ లు ఇంకా మర్చిపోలేదని ఆయన గుర్తు చేశారు.మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అతను సోదరుడు శ్రీకాంత్‌గౌడ్ చేసిన పాపాల వల్లే నేడు వారికి ఈ గతి పట్టిందని, ఇంకా చాలా అనుభవించాల్సి ఉందని అన్నారు. రోజుకో డ్రామా ఆర్టిస్టులను పిలుచుకొచ్చి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన తమ్ముడికి సర్టిఫికెట్ ఇప్పించాలని చూస్తున్నారని,ఎన్ని ప్రయత్నాలు చేసినా పాలమూరు ప్రజలకు అన్ని విషయాలు తెలుసని అంత త్వరగా వారి దుర్మార్గాలు, అరా చకాలను ప్రజలు మర్చిపోరని మాట్లాడారు. మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ అమరేందర్ రాజు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పాలమూరు ప్రజలు ప్యాకేజీ పట్వారి అంటున్నారని, తన స్థాయిని మరిచి ఒక దుర్మార్గునికి అండగా నిలబడడం ఏంటని ప్రశ్నిస్తున్నారని అన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గతంలో ఐదు శాఖలకు మంత్రిగా వ్యవహరించి ఒక పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేస్తే కేసు అవుతుందని తెలియదా అని ప్రశ్నించారు. అన్ని తెలిసే తన చుట్టూ ఉన్న బిఆర్ఎస్ నాయకులు పార్టీ వదిలి వెళ్ళకూడదని ఉద్దేశంతో కావాలనే తనపై కేసు చేయించుకున్నాడని విమర్శించారు. తనపై కేసు ఉంటే అందరూ తన చుట్టే ఉంటారని కావాలనే సింపతి పెంచుకునేందుకు డ్రామాలు చేశారని, ఇకనైనా బిఆర్ఎస్ నాయ కులు అన్ని గమనించి జాగ్రత్త పడాలని సలహా ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నరసింహారెడ్డి, నాయకులు సిరాజ్ ఖాద్రి తదితరులు ఉన్నారు.

సింగిల్ విండోలు మాత్రమే రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తాయి

■ డిసిసిబి డిప్యూటీ జనరల్ మేనేజర్ దమయంతి

అయిజ నవంబరు 5 ప్రభాతవార్త: సింగిల్ విండో ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాలు మాత్రమే రైతులకు పూర్తిస్థాయి సహ కారాలు అందిస్తాయని ఉమ్మడి జిల్లా డిసిసిబి డిప్యూటీ జనరల్ మేనేజర్ దమయంతి పేర్కొన్నారు. మంగళవారం ఆమె పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలోని అయిజప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో స్వల్ప కాలంలోనే మంచి అభివృద్ధిని సాధించి ఇతర సొసైటీలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అంటే కేవలం స్వల్పకాలిక దీర్ఘ కాలిక అప్పులు మంజూరు చేసే సంస్థగా ప్రజల్లో గుర్తింపు ఉండేదని దానిని అయిజప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తిరగరా సిందని ఆమె అన్నారు. ఉమ్మడి జిల్లాలో కొన్ని సింగిల్ విండోలు రైతులకు రుణాలు పెంచి వివిధ మార్గాల ద్వారా అభివృద్ధిని సాధించాయి.కానీ అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వినూత్న ప్రయోగాల ద్వారా రైతులకే కాకుండా సమస్త ప్రజలకు కూడా సహకార ఫలాలను అందించి ఆదర్శంగా నిలిచిం దన్నారు. గతంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మార్కెట్డ్ ద్వారా వచ్చే ఫర్టిలైజర్‌ను విక్రయించి రైతులు రైతులకు సహకారం అందించేది. కాని అయిజ సింగిల్ విండో మాత్రం వివిధ ఫర్టిలైజర్ లైసెన్స్ కోరమండల్ ఫ్యాక్టరీ తదితర పెద్ద కంపె నీలు పొంది బహిరంగ మార్కెట్లో ప్రైవేట్ డీలర్లతో పోటీపడి రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన రసాయనిక ఎరువులు అందిం చిందన్నారు. బహిరంగ మార్కెట్లో రైతులకు అవసరమైన క్రిమి సంహారక మందులను తక్కువ ధరకే రైతులకు అందించి వారిని ఆర్థికంగా నష్టపోకుండా చేయడం అభినందనీయమన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ కూడా తక్కువ ధరకు నాణ్యమైన నిత్యవసర వస్తువులు అందించే సహకార సంస్థ ఏది లేదు. కానీ అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వ ర్యంలో ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఆదర్శంగా తీసుకుని జిల్లాలోని ఇతర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు అవకాశం

గజవాహనంపై ఊరేగిన కురుమూర్తి స్వామి

చిన్నచింతకుంట, నవంబరు 05 ప్రభాతవార్త: శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కురుమూర్తి స్వామి గజవాహనంపై విహరించారు. స్వామివారి ప్రధానాలయంలో రంగు రంగుల పూలతో అలంకరించిన పల్లకిలో స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్లిపూర్ వాసులు పల్లకిని మోస్తూ స్వామివారి ఆలయం నుంచి కొండపై గల మోకాళ్ళ గుండు వరకు స్వామివార్లు గజ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, దేవస్థాన మాజీ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు కమలాకర్, నాగరాజు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

జడ్చర్లకు ఆరో ర్యాంకు

- 459 ఫోన్లు రికవరీ
- రాష్ట్రస్థాయిలో పోలీస్ స్టేషన్‌కు 6వ స్థానం
- సిఐ ఆదిరెడ్డిని అభినందించిన డిజిపి

జడ్చర్ల సిఐ ఆదిరెడ్డిని అభినందిస్తున్న డిజిపి

జడ్చర్ల, నవంబరు 05 ప్రభాతవార్త : మిస్సింగ్ ఫోన్లు రికవరీ చేసినందుకు గాను రాష్ట్రస్థాయిలో జడ్చర్ల పోలీస్ స్టేషన్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మిస్ అయి పోయిన 450 మొబైల్ ఫోన్లు కనుగొని సంబంధిత వ్యక్తులకు అందించినందున జడ్చర్ల పోలీస్ స్టేషన్ రాష్ట్ర స్థాయిలో 6వ స్థానం వచ్చినందుకు గాను జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డికి అభినందనలు తెలిపారు. మంగళవారం డిజిపి కార్యాలయంలో డిజిపి జితెందర్ జడ్చర్ల సిఐని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మొబైల్ ఫోన్లు కనుగొనడం, వాటిని సంబంధిత వ్యక్తులకు అప్పగించడం ద్వారా ప్రజలకు మంచి సేవలుఅందించారు. ఫోన్‌మిస్ అయిన పేద, మధ్య తరగతి కుటుంబాల వారికి ఇది చాలా ఊరట కలిగించే విషయమని ఎస్పీ అన్నారు. రాష్ట్ర స్థాయిలో జడ్చర్ల పోలీస్ స్టేషన్ ప్రత్యేక స్థానం పొందినందుకు ఎస్పీ డి. జానకి ఆదిరెడ్డిని ప్రశంసించారు.

లండన్ వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌లో...

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

కల్వకుర్తి, నవంబరు 05 ప్రభాతవార్త: లండన్ నిర్వహిస్తున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌లో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కసిరెడ్డినారాయణరెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలు చేపట్టిన పర్యటన మరో రెండు రోజుల పాటు లండర్ వరల్డ్ మార్కెట్‌లో కొనసాగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. లండన్‌లో పర్యాటక క్షేత్రాలను సందర్శించి తెలంగాణలోని క్షేత్రాలను అభివృద్ధి చేయడమే పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

ఉచిత విద్యుత్‌కు ధరఖాస్తు చేసుకోవాలి

వెల్దండ, నవంబరు 05 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు ఉన్న వినియోగ లబ్దిదారులకు ఉచిత విద్యుత్ అందిస్తుందని, ఇట్టి అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగపర్చుకోవాలని ఏఈ సూర్యనాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఏఈ సూర్యనాయక్ మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు చెందిన లబ్దిదారులు ఉచిత విద్యుత్ ధరఖాస్తు చేసుకోవాలని, 2565 మంది గృహజ్యోతికి అర్హులు కానివారు ఉన్నారని, వారందరురేషన్ కార్డు కలిగిన వారందరు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 230వరకు ధరఖాస్తులు అందాయన్నారు. ప్రజలకు ఉచిత విద్యుత్ కోసం మరో అవకాశం కల్పించిందని, అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు.

జనవిజ్ఞాన చెక్‌ముఖి సంబురాల గోడ పత్రిక ఆవిష్కరణ

కల్వకుర్తి, నవంబరు 05 ప్రభాతవార్త: విద్యార్థులో శాస్త్రీయ ధృక్పథం పెంచడానికే చెక్‌ముచ సైన్స్ సంబురాలు దోహదం చేస్తాయని మండల విద్యాధికారి శంకర్‌నాయక్ తెలిపారు. మంగళవారం గురుకుల పాఠశాలలో జన విజ్ఞాన చెక్‌ముచ సంబురాల గోడ పత్రిక కార్యక్రమానికి ఎంఈఓ శంకర్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేధిక విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపుతో పాటు సృజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో ఏటీడీఓ యాదమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, జన విజ్ఞాన వేధిక జిల్లా అధ్యక్షులు బి.చంద్రశేఖర్, జిల్లా నాయకులు నెహ్రూప్రసాద్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

మనోహర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి సేవా సమితి సభ్యులు

మహబూబ్‌నగర్, నవంబరు 05 ప్రభాతవార్త : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు రెడ్డి సేవా సమితి సలహాదారు సీనియర్ న్యాయవాది వి.మనోహర్‌రెడ్డి 80వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహములో తూము ఇంద్రసేనారెడ్డి, అధ్యక్షులు వేపూరు రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లు నరసింహారెడ్డి, కోశాధికారి జి. వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్. సురెందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి పరమేశ్వర్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జూనియర్స్‌కు సీనియర్లు మార్గదర్శకులుగా ఉండాలి

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న సీఐ నాగార్జున

కల్వకుర్తి, నవంబరు 05ప్రభాతవార్త: కళాశాలలో నూతనంగా చేరే జూనియర్స్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకులుగా నిలువాలని కల్వకుర్తి సీఐ నాగార్జున పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శర్వాణి అధ్యక్షతన నూతన విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ నాగార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. ప్రతి విద్యార్థి కళాశాలలో అధ్యాపకుల సూచనలు పాటిస్తూ నిరంతరం శ్రమించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కళాశాలలో జూనియర్ లపై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడవద్దన్నారు. అనంతరం విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వాణి, అధ్యాపకులు రాజు, శ్యాంసుందర్, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ నక్క రమేష్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నేడు సైబర్ జాగృతి సీనియర్ సీటిజన్స్ అవగాహన కార్యక్రమం

లింగాల, నవంబరు 05 ప్రభాతవార్త : అచ్చంపేట పట్టణంలోని బికె ఫంక్షన్ హాల్‌లో లింగాల రోడ్డులో నేడు సైబర్ జాగృతి సీనియర్ సిటిజన్స్ అవగాహన కార్యక్రమం డీఎస్పీ, సిఐ ఆధ్వర్యంలో ఉంటుందని ఎస్సై నాగరాజు తెలిపారు. మండలంలోని యువకులు, పెద్దలు, కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సై కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంఛార్జ్‌లకు నిబంధనలపై అవగాహన

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంఛార్జ్‌లకు అవగాహన కల్పిస్తున్న పీఎసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

కల్వకుర్తి, నవంబరు 05ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని పీఎసీఎస్ కార్యాలయంలో మంగళ వారం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను, నిబంధనలపై పీఎసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం సేకరణ చేపట్టాలన్నారు. ఇన్‌చార్జిలు స్థానికంగా ఉండటంతో పాటు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కలెక్టర్ సూచించిన రైస్ మిల్లులకు మాత్రమే సరఫరా చేయాలన్నారు. ఆకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కేవలం రైతుల నుంచే ధాన్యం కొనుగోలు చేయాలని కేంద్ర ఇన్‌చార్జిలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలోవైస్ ఛైర్మన్ శ్యాం, డైరెక్టర్లు వెంకటయ్య, సీఈఓ వెంకట్‌రెడ్డి, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు తదితరులు ఉన్నారు.

ప్రజల ప్రాణాలను హరించే ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు పనులను నిలిపివేయాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుర్వ విజయ్‌కుమార్

మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. విజయ్‌కుమార్

ఇటిక్యాల, నవంబరు 05 ప్రభాతవార్త : పచ్చటి పంట పొలాలు పండే తుంగభద్ర నది పరివాహక ప్రాంతం అయిన రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఇథనాల్ కంపెనీ ద్వారా ఈ ప్రాంతం మొత్తం కలుషితం అవుతుందని, ప్రజల ప్రాణాలను హరించే ఇథనాల్ కంపెనీ ఏర్పాటు రద్దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కురువ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. 12 గ్రామాల ప్రజలు చేస్తున్న పోరాట ఉద్యమానికి డా. కురువ విజయ్‌కుమార్ మంగళవారం ఇథనాల్ కంపెనీని నిర్మించబోయే ప్రదేశానికి బిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్యతో కలిసి వెళ్లి సందర్శించారు. ఈ సందర్భంగా డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన నిర్ణయాలు ఉన్నప్పుడు మాత్రమే ఎలాంటి కార్యక్రమం చేసిన విజయవంతం అవుతుందని కాని పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేయబోయే ఇథనాల్ కంపెనీ మా ప్రాంతంలో అవసరం లేదని అది ఏర్పాటు చేస్తే దానివల్ల మా 12 గ్రామాల ప్రజలు తీవ్రమైన కాలుష్యం ద్వారా నష్టపోతున్నామని రైతులు, ప్రజలు ఆవేదనతో ఉద్యమాలు చేస్తున్న కంపెనీ వారు స్పందించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. కంపెనీకి ఆనుకుని ఉన్న పచ్చటి పొలాలను చూపిస్తూ చాలా వరకు కొన్ని వందల ఎకరాలు సాగుచేసే ఇలాంటి వ్యవసాయ భూముల్లో, ముఖ్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు 3 ఎకరాలు రైతులకు సాగు భూమికోసం పంపిణీ చేసిన 153 ఎకరాలు ఈ కంపెనీకి చుట్టూ ఉన్నాయని ఈ కంపెనీ మొదలైతే దానివల్ల వచ్చే కలుషితమైన వ్యర్థాల ద్వారా దళితుల భూములు ఎడారిగా మారి జీవితానికి అన్యాయం జరగడమే కాకుండా తుంగభద్ర నది తీరం వెంబడి ఉన్న గ్రామాలకు ఆ కంపెనీ వల్ల వచ్చే కలుషితమైన వ్యర్థాలకు అలంపూర్ రైతుల వర ప్రదాయిని అయినతుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా సాగుచేసే వేల ఎకరాలు నీటి కాలుష్యం వల్ల ఎడారులుగా మారే అవకాశం ఉందని రాజోలి గ్రామంలో ఉన్న మిషన్‌భగీరథ ద్వారా అందించే నీరు కలుషితం అవుతుందని ఇలాంటి ప్రజలకు హానిచేసే ఏ పరిశ్రమలు అయిన ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెద్ద ధన్వాడ గ్రామానికి పక్కనే ఉన్న ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, స్వగ్రామం అయిన తాండ్రపాడు గ్రామానికి కూడా ఈ కంపెనీ వల్ల నష్టం ఉన్నందున సంపత్‌కుమార్ స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి కంపెనీ రద్దు చేయడానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుమతితో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీని మహబూబ్‌నగర్ బిజెపిపార్టీ ఎంపి డికె అరుణ కూడా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు శాంతియుతంగా చేసే ఉద్యమాలకు ఖచ్చితంగా ఎవరు అధైర్యడపకుండా చేసే పోరాటాలు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నిన్న గద్వాలలో రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు చేసిన ధర్నాలో బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కూడా రైతులను కలసి మద్దతు తెలపడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వాలు రైతులకు అన్యాయం చేస్తే రైతుల పక్షాన ఎలాంటి పోరాటాలకైనా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు దృష్టికి తీసుకువెళ్లి అవసరమైతే రైతుల పక్షాన ఉచితంగా ఎలాంటి పైసా ఖర్చు లేకుండా న్యాయపరంగా పోరాడడానికి బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా కోర్టులకు వెళ్లి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులునారాయణ, అలెగ్జాండర్, చిన్నయ్య, భద్రయ్య, వెంకటేష్, మధు, ఈదన్న, శ్రీను, వీరన్నగౌడ్, మాణిక్యరెడ్డి, వెంకట్రాముడు, మధుఎల్లప్ప, పవన్‌కుమార్, దిలీప్, దానం తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం దృష్టి

- ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి
- మార్కెట్ యార్డులో బ్యాంక్ అధికారులతో యువతకు అవగాహన సదస్సు

బ్యాంకు అధికారులతో డిసిసిబి ఛైర్మన్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు

ఇటిక్యాల, నవంబరు05 ప్రభాతవార్త: నియోజకవర్గంలో స్వయం ఉపాధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా మంగళవారం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని ఆయా బ్యాంకుల అధికారుల ఆధ్వర్యంలో స్వయం ఉపాధిపై ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ప్రోత్సాహంతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, జోగులాంబ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు ఛైర్మన్ దొడ్డప్ప, వైస్ ఛైర్మన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని, ఈ క్రమంలోనే చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రైవేట్ పరిశ్రమలలో ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవగాహన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూఉన్నత విద్య, సాంకేతిక విద్యలలో ఎంతో ప్రావీణ్యంఉండి, సరైన ప్రోత్సాహం లేక వెనుకబడి పోయే నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి, చిన్న, మధ్య తరహా పరిశ్రమలుఏర్పాటు చేసుకునేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు సంబంధిత బ్యాంకర్లు సానుకూలంగా ఉన్నారని వారు కల్పించే ఈ అవకాశాన్ని యువకులందరూ సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. అలంపూర్ నియోజక వర్గం నుంచి ఈ కార్యక్రమానికిహాజరైన యువతి యువకులు గ్రామాల్లోనిఅందరికీ అవగాహన కల్పించాలని, తెలంగాణ చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటులో అలంపూర్ నియోజకవర్గం ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయాబ్యాంకుల నుండి పాల్గొన్న అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కో ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ పిసిసి అధికార ప్రతినిధిషేక్షావలి ఆచారి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, ఉండవెల్లి మండల అధ్యక్షుడు గోపాల్, జగన్మోహన్ నాయుడు, దస్తగిరి, జయన్న, నాయకులు, కార్యకర్తలు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాల సంఖ్య తగ్గించాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

మాట్లాడుతున్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబరు 05 ప్రభాతవార్త: జిల్లాలో మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు వైద్య పరంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మాతృ మరణాల సమీక్ష సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లా వైద్యశాఖ అధికారిని, ప్రోగ్రాం అధికారి, సూపరింటెండెంట్లు, గైనకాలజిస్టులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎంసి చెకప్ సమయంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు గమనిస్తారా?లేదా? అని ఏఎన్ఎంలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీకి వైద్య సలహాలలో ఏఏ విషయాలు చెబుతారని ఆశా కార్యకర్తలను ప్రశ్నించారు. గర్భిణీ సమయంలో వచ్చే ప్రమాద సంకేతాల గురించి వైద్యాధికారులు ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు వివరంగా తెలియజేసి వారి ద్వారా గర్భిణీలకు సలహాలు, సూచనలు ఇప్పించాలని ఆమె తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో ఉండే గైనకాలజిస్టులు ఎన్సీపీ కార్డులో గర్భిణీలను పరీక్షించేటప్పుడు పూర్తి వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లాలో మాతృ మరణాలు చోటు చేసుకున్న వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో పాటు బాధిత కుటుంబ సభ్యులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.సౌభాగ్యలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. శైలజ, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా. మల్లికార్జున్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డా. నరసింహారావు సగరి, క్యాతన్ తిరుపతి, భవాని, శ్రీలత, ఎం.పిహెచ్ఈఓ, గోవిందరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి
- కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

అడ్డాకుల, నవంబరు 05 ప్రభాతవార్త: మండల పరిధిలోని రాచాల గ్రామంలో నిర్వహించిన 68వ ఎస్‌జిఎఫ్ అండర్ 17 బాలికలు, అండర్ 19 బాలుర రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు పది జిల్లాల నుండి కబడ్డి పోటీల్లో పాల్గొనగా అండర్ 19 బాలుర మహబూబ్‌నగర్ జిల్లా టీం మొదటి విజేతగా విన్నర్స్, రెండో బహుమతిగా హైదరాబాద్, మూడవ బహుమతిగా వరంగల్ జిల్లా, అండర్17 బాలికలు మహబూబ్‌నగర్ టీం మొదటి విజేత విన్నర్స్, రెండో బహుమతిగా ఖమ్మం జిల్లా, మంగళవారం నాడు ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడా శాఖకు 364 కోట్ల రూపాయలు కేటాయించారని అన్నారు. జిల్లా స్పోర్ట్స్ యూనివర్సిటీ నియోజకవర్గంలో ఇండోర్ స్టేడియం కొరకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. త్వరలో గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికితీసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్పు నిర్వహించబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా గాలి కొదిలేసిందని అన్నారు. తెలంగాణ నుండి ఒలంపిక్స్ వంటి పోటీలకు క్రీడాకారులకు ఎంపిక కావాలంటే గ్రామ స్థాయిలోనే క్రీడాకారులను గుర్తించడం అవసరమని సీఎం కప్ పోటీల ద్వారా గ్రామ మండల, జిల్లాస్థాయి నుంచి మంచి నైపుణ్యత పొందిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో ఒలంపిక్స్‌లోకి వెళ్లే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే సర్టిఫికెట్లతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని క్రీడలు, శారీరకదృఢత్వంతో పాటు మానసిక ఆనందాన్ని ఇస్తాయన్నారు. అదేవిధంగా ఇక్కడికి వచ్చిన క్రీడాకారులు గెలుపోటములను ముందుగా స్వీకరించాలని కోరారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాటు చేసిన నిర్వాహకులకు క్రీడా పోటీలను విజయ వంతంగా నిర్వహించిన అధ్యాపకులకు కోచ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ రవిందర్, ఏఎంఓ శ్రీనివాస్, సీఎం ఓ బాలుయాదవ్, ఎంఈఓ వి.కురుమూర్తి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులునాగిరెడ్డి, మాజీఎంపిపి నాగార్జునరెడ్డి, మాజీవైస్ఎంపిపి రాధిక, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజంలో పాత్రికేయుల సేవలు మహోన్నతమైనవి

గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మనోహర్ ప్రసాద్‌గౌడ్

వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్, నవంబరు 05 ప్రభాతవార్త : సమాజంలో పాత్రికేయుల పాత్ర మహోన్నతమైనవని పాత్రికేయులు సమాజ శ్రేయస్సుకు సైనికుల్లా పని చేస్తూ అన్యాయాలను ఎదిరించి నిజాలను నిర్భయంగా వార్తల రూపంలో సమాజానికి అందించే వారు పాత్రికేయులని జిల్లా గౌడసంఘం అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్‌నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్ అన్నారు. ఐజెయు అనుబంధ సంస్థ టియుడబ్ల్యుజె నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన నారాయణరెడ్డిని మంగళవారం పట్టణంలోని బాల కేంద్రంలో ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం అభిమాన సంఘం ఆధ్వర్యంలో పూలమాల, శాలువా, తలపాగ జ్ఞాపికతో సత్కరించి మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, జిల్లాఅధ్యక్షులు వసంత్‌కుమార్, నర్సింహులు, చంద్రశేఖర్, రఘు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలులో పారపాట్లు జరగవద్దు

మొదటిపేజీ తరువాయి భాగం..

పూర్తి బాధ్యత వ్యవసాయ అధికారులదే అని అన్నారు. జిల్లాలో పండించిన వరి ధాన్యం సేకరణకు మొత్తం 59 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బ